**:: "శ్రీమద్రామాయణం – బాలకాండ – సకలసంపత్ప్రదం" ::**

**:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 29.04.2023 ::**

**01.** పల్లవి : హరి నెఱగని జన్మమది యేలా ఆ

సరుస నాతడులేని చదువేలా

॥ హరి ॥

**02.** చరణం : దయదొలగిన యట్టి తపమేలా

భయములేని యట్టి భక్తేలా

ప్రియముమానిన యట్టి పెనగేలా మంచి

క్రియావిరుద్ధపు కీర్తనలేలా

॥ హరి ॥

**03.** చరణం : ఫలములేని యట్టి పనులేలా కడు

గలిమిలేని యట్టి గర్వమేలా

బలిమిలేని యట్టిడ పంతమేలా శౌరి

దలచలేని యట్టి తనువది యేలా ॥ హరి ॥

**.04.** చరణం : తనకమరని దొరతనమేలా

చనవులేని యట్టి సలిగెయేలా

యెనలేని శ్రీవేంకటేశ్వరుని శరణని

మనగలిగిన మీద మరిచింతలేలా ॥ హరి ॥

- - -